క్లుప్తంగా

ఉపాధ్యాయ సమస్యలపై పోరాడేదే ఏపీటీఎఫ్

కనిగిరి రూరల్: ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడే ఉపాధ్యాయ సంఘం ఏపీటీఎఫ్ యేనని సంఘ జిల్లా కార్యదర్శి ఎస్కే నాయబ్‌రసూల్ అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్కే నాయబ్ రసూల్ మాట్లాడుతూ కేజీబీవీలో పనిచేస్తున్న ఒప్పంద ఉపాధ్యాయుల సమస్యలను తక్షణ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు విఘాతం కల్గిస్తున్న జీఓ నంబర్ 117ను రద్దు చేయాలని, ప్రతి హైస్కూల్‌లో హెచ్‌ఎం పోస్టులను ఇవ్వాలని, మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులర్ చేయాలని, అన్ని పాఠశాలల్లో తెలుగు మీడియాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు ఏ హజరత్‌రెడ్డి, దండే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు ఎంపిక

కందుకూరు: ఉమ్మడి ప్రకాశం జిల్లా తైక్వాండో బాల బాలికల ఎంపిక పోటీలు గురువారం పట్టణంలోని టీఆర్‌ఆర్ కాలేజీ ఆవరణలో జరుగుతాయని జిల్లా కార్యదర్శి ఎస్కే అబ్దుల్ సలాం తెలిపారు. 12 నుంచి 14 ఏళ్ల వయసు కలిగిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈ ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ సర్టిఫికెట్ తీసుకుని గురువారం ఉదయం 10గంటలకు టీఆర్‌ఆర్ కాలేజీ గ్రౌండ్‌కు రావాలని సూచించారు. పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 30వ తేదీ, వచ్చే నెల 1వ తేదీన విశాఖపట్నంలోని పోర్టు స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. పూర్తి వివరాలకు 8686240540, 9494946207 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

గుడ్లూరు: స్థానిక ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏపీఓ ఏపీఓ అబ్దుల్లా బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు కూలీలు ఉదయం ఆరు గంటలకే పని ప్రదేశాలకు చేరుకొని 10 గంటల వరకు పనులు చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. గ్రామసభల ద్వారా గుర్తించిన పనులకు మొదటి ప్రాధాన్యం ఇస్తూ మేట్లను సమన్వయం చేసుకుంటూ పనులు చేయించాలన్నారు. పనులు అడిగిన ప్రతి కూలీ పని కల్పించాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లదేనన్నారు. ఇచ్చిన కొలతలు ప్రకారం పనులు చేసుకుంటే కూలీలకు రోజుకు రూ.300 కూలి పడుతుందన్నారు. మస్టర్లలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. పనులను టెక్నికల్ అసిస్టెంట్‌లు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉద్యానవన పంటలను ఎక్కువగా సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా


గొర్ల శృతి


గుడ్లూరు: ఇంటర్ ప్రథమ సంవత్సర బెటర్‌మెంట్ ఫలితాల్లో మండలంలోని దారకానిపాడు గ్రామానికి చెందిన విద్యార్థిని గొర్ల శృతి సత్తా సాటి ఎంపీసీలో 467 మార్కులు సాధించినట్లు బాలిక తండ్రి మధుసూదన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా శృతిని కాలేజీ యాజమాన్యం, గ్రామస్తులు అభినందించారు.

రూ.31వేల ఆర్థిక సాయం


ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

కందుకూరు: లివర్ సంబంధ వ్యాధితో విజయవాడ రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పట్టణంలోని పోతురాజుమిట్టకు చెందిన చిన్నారి ఆర్మన్ వైద్య ఖర్చుల నిమిత్తం స్కంధపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.31వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈ పేదరికంలో ఉండి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న ఆర్మన్‌ను ఆదుకునేందుకు అనేక మంది ముందుకు రావడం సంతోషకరమని, మానవతా దృక్పథంతో తమ వంతు సాయం ఆర్మన్‌ను ఆదుకునేందుకు ముందు వచ్చినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల మాధవరావు, కార్యదర్శి గోపి, ట్రెజరర్ బి.ప్రసాద్ అన్నారు. దాతలు అందించిన సాయంతో చిన్నారి ఆర్మన్ సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ


పాఠశాలలకు యూనిఫాం అందజేస్తున్న ఎంఈఓ ఎస్.రమణయ్య

హనుమంతునిపాడు: ప్రభుత్వం అందిస్తున్న పాఠశాల దుస్తులను బుధవారం ఎంఈఓ ఎస్.రమణయ్య అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 2895 మంది బాలబాలికలకు 3 జతల యూనిఫాం వచ్చినట్లు తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం


విద్యుత్ సమస్యలపై అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పామూరు: అక్రమాలకు పాల్పడే అధికారులను ఉపేక్షించేదిలేదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశహాలులో బుధవారం ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పామూరు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, గట్లా శివకుమారి, తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, సిద్ధుమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ వైద్యశాలలో పోస్టుమార్టంచేసే వసతి లేకపోవడంతో పలు సందర్భాల్లో మృతదేహాలను కనిగిరికి తీసుకుపోవలసి వస్తోందని, దీనికి కనీసం రూ.15 వేల పైచిలుకు ఖర్చవుతోందని సమావేశం దృష్టికితేగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. రెవెన్యూకు సంబంధించి సుమారు 6 వేలకు పైగా పొలాల వివరాలు జీరో ఖాతాలో పడి ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారని ఎంపీటీసీలు వెంకటేష్, షేక్.అబ్దుల్ సభదృష్టికితేగా దీనిపై ఎమ్మెల్యే తహసీల్దార్‌ను వివరణకోరగా ప్రస్తుతం అవి జేసీ లాగిన్‌లో ఉన్నాయని తహసీల్దార్ లాగిన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసేందుకు రిక్వెస్ట్ పెట్టామని త్వరలో సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు. పలుచోట్ల అగ్రిగోల్డ్‌కు చెందిన భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని, జామాయిల్ కర్రను అక్రమంగా కొట్టి తరలిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని త్వరలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతమవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నర్రమారెళ్లలో దాతలు వేసిన బోర్‌కు అధికారులు రూ.2 లక్షలపైగా బిల్లులు చేసుకున్నారని ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ఉపసర్పంచ్ గుంటుపల్లె శ్రీనివాసులు సభ దృష్టికి తేగా దీనిపై విచారణ చేసి నిధులు రికవరీ చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని ఆర్‌డబ్ల్యూస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్.షాకీర్‌పాషా, ఎంపీడీవో పల్లెల పుట్టారెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు షేక్.రషీద్, యేసురత్నం, కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథరెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ ప్రవీణ, సీడీపీవో సరోజిని, ఈమని శ్రీసాయి, ఏఓ రాధ, రామకృష్ణ, ఏపీయం రజనీకుమారి, ఏపీవో మాల్యాద్రి, హెచ్‌వో కుసుమ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతం పెంచాలి

కనిగిరి రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 7వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులకు, తల్లి దండ్రులకు వివరించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించేలా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని నాణ్యతగా, బాధ్యతగా విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.

చుండి ఆదాముకు ఘన నివాళి


జయవరంలో చుండి ఆదాముకు నివాళులర్పిస్తున్న ఆదిమూలపు సురేష్

టంగుటూరు: మండలంలోని జయవరం గ్రామ నాయకుడు చుండి శ్రావణ్ సోదరుడు చుండి ఆదాము అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బుధవారం నిర్వహించిన చుండి ఆదాము ఆదరణ కూడికకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ నాయకుడు మల్లవరపు కోటిరెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన పొగాకు వేలానికి తీసుకురావాలి


టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు


పొగాకును వర్గీకరణ చేస్తున్న సీనియర్ గ్రేడ్ అధికారి సాయికుమార్

- కొండపిలో అత్యధిక ధర కేజీ రూ.360

కొండపి(సింగరాయకొండ): కొండపి పొగాకు వేలం కేంద్రంలో బధవారం అత్యధిక ధర కేజీ రూ.360 పలికిందని, కొండపి బోర్డు చరిత్రలోనే ఇది రికార్డు ధర అని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. నేతివారిపాలెం, రామచంద్రపురం గ్రామాలకు చెందిన రైతులు 921 బేళ్లు వేలానికి తీసుకురాగా 884 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 37 బేళ్లను తిరస్కరించారు. కనిష్ట ధర రూ.204, సరాసరి ధర రూ.301.87 పలికింది. వేలంలో 25 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

టంగుటూరు: వేలం కేంద్రానికి నాణ్యమైన పొగాకు బేళ్లు తీసుకొచ్చి అధిక ధరలు పొందాలని వేలం నిర్వహణాధికారి సూచించారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం గరిష్ట ధర కేజీ రూ.360 పలికింది. దావగూడూరు, చింతలపాలెం గ్రామాల రైతులు 1174 బేళ్లు వేలానికి తీసుకురాగా వాటిలో 1112 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 62 బేళ్లు తిరస్కరించారు. కనిష్ట ధర కేజీ రూ.205, సరాసరి ధర రూ.282.72 పలికింది. వేలంలో మొత్తం 41 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్


పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు

కందుకూరు: విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించినప్పుడే భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని డిప్యూటీ డీఈఓ ఎంవీవీ ప్రసాదరావు, ఎంఈఓ సుబ్బారెడ్డి అన్నారు. నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.. పోస్టాఫీస్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి విద్య ప్రాధాన్యతను, పిల్లలను బడికి పంపాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరాస్యులైనప్పుడే సమాజం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చెప్పారు. బడిఈడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపాలని, ప్రాథమిక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్చేందుకు నేను బడికిపోతా కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చదువు విశిష్టతను వివరించి పిల్లలను పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం నరశింహమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు రమణయ్య, విప్రనారాయణ, ప్రసాదరావు, చిత్తారి వెంకటేశ్వర్లు, సుధాకర్‌రావు, వెంకటరెడ్డి, పీడీలు శ్రీనివాసరావు, నరశింహం, సీఆర్‌ఎంటి ఎంవి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: బడిఈడు పిల్లలందరికీ పాఠశాలల్లో చేర్పించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్. గౌస్‌నీషాబేగం, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గోవిందరెడ్డి అన్నారు. హనుమంతునిపాడులో నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కొత్తబస్టాండ్ సెంటర్ అంగన్‌వాడీ కేంద్రం నుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నరులకు అందించే పౌష్టికాహారం మెనూపై అవగాహన కల్పించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడు పటేల్‌కు మాతృవియోగం


ఖాసింబీ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ పటేల్ తల్లి ఖాసింబీ అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సందర్శించి నివాళులు అర్పించారు. పటేల్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ సలీంబాషా, షేక్ అల్లాఉద్దీన్, షేక్ మస్తాన్,షేక్ సుల్తాన్, షేక్ కరీం, షేక్ నౌషాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం


విద్యార్థికి సాయం చేస్తున్న డాక్టర్ కృష్ణ చైతన్య, థెరిస్సా సమితి

కనిగిరి రూరల్: మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా పేద విద్యార్థినికి రూ.5 వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందచేశారు. పీసీపల్లి మండలం నేరేడుపల్లికి చెందిన గుండాబత్తిన లావణ్య పదో తరగతిలో మంచి ఉత్తీర్ణ ఫలితాలు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఇంటర్ విద్యను నిలిపి వేయకుండా దాతలు చేయూత నందించారు. సమితి అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ నాయబ్ రసూల్, పసుపులేటి అరుణోదర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సయ్యద్ యాసీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు పీర్ల మస్తాన్‌వలి, న్యాయవాదుల బార్ అసోసియేష్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య, కోఆప్షన్ సభ్యుడు జీ అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం


రమణయ్య దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

మర్రిపూడి: మండలంలోని గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పూజల రమణయ్య ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా హెచ్‌ఎం తూగుట్ల బిక్షాలు, తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. బుధవారం హైస్కూల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు. విద్యాభివృద్ధికి రమణయ్య చేసిన కృషిని కొనియాడారు. అనంతరం రమణయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తాళ్లూరు హెచ్‌ఎం పెద్దిరెడ్డి, శ్రీరాం మురళి, షేక్‌గౌస్ బాషా, పాశం సుశీల, తాళ్లూరి రమాదేవి, అమరేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు నోట్స్‌బుక్స్ పంపిణీచేస్తున్న హెచ్‌ఎం, దాత


సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం కొనియాడదగినదని హెచ్‌ఎం ఎస్.వాహిద్ అన్నారు. మండలంలోని అరివేముల ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం పాఠశాల హెచ్‌ఎం వాహిద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన బోయన రాయుడు, మాలకొండయ్యల ఆర్థిక సాయంతో సమకూర్చిన నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇతర విద్యాసామగ్రిని విద్యార్థులతో కలిసి దాతలు పంపిణీ చేశారు. ఎస్‌ఎంసీ చైర్మన్ మహబూబ్‌బాషా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం


రాజుగారిపల్లిలో సీతారాముల కలాయణం నిర్వహిస్తున్న అర్చకులు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని మహ్మదాపురం రాజుగారిపల్లి ఎస్సీకాలనీలో బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రాల నడుమ సీతారాముల కల్యాణం వైభవంగా సాగింది. గొట్టిముక్కల నరిసింహులు దంపతులు అందించిన పట్టువస్త్రాలు, పూజా సామగ్రి అర్చకులు స్వామికి సమర్పించారు. అనంతరం వేద మంత్రాల నడుమ సీతారాములకు తలంబ్రాలు పోసి కల్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ప్రజా సౌకర్యార్థం రైతుబజార్ల నిర్మాణం


భూమిపూజలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి రూరల్: పట్టణ ప్రజల సౌకర్యార్థం రైతు బజార్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ సమూహ ప్రాంగణంలో బుధవారం ఏఎంసీ నిధులు రూ.95 లక్షలతో నిర్మించనున్న రైతు బజార్‌కు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతు బజార్ నిర్మాణం వలన పట్టణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నాణ్యమైన సరుకుతో పాటు, అన్ని రకాల కూరగాయలు తక్కువ మార్కెట్ ధరకే ప్రజలకు రైతు బజార్ ద్వారా అమ్మకాలు జరుగుతాయన్నారు. ఏఎంసీ చైర్మన్ చింతంగుంట్ల సాల్మన్ రాజు మాట్లాడుతూ ఏఎంసీ నిధులతో రైతు బజార్ నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. రైతు బజార్ వల్ల ప్రజలకు మేలైన, నాణ్యమైన కూరగాయలు లభిస్తాయని తెలిపారు. కమిషనర్ టీవీ రంగారావు, ఏఎంసీ కార్యదర్శి రవిచంద్ర, నాయకులు తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, రాచమల్ల శ్రీనివాసులరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ వీవీఆర్ మనోహర్‌రావు, మాజీ ఎంపీపీ సంబుల వెంకటేశ్వర్లు, ముచ్చుమూరి చెంచిరెడ్డి, బుడే సాహెబ్, ఎస్‌కే ఫిరోజ్, ఎస్‌కే జాని, ఎస్‌కే షరీఫ్, మస్తాన్ బాబు, సయ్యద్ సుభాని, బారాహిమామ్, కొలిపర్తి మారుతీ కుమార్, కోటా సురేష్ పాల్గొన్నారు.

గురువాజీపేటలో జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి పరీక్షల్లో 550, 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు దాత నాదేళ్ల తిరుపతి రావు అందచేసిన ప్రోత్సాహక నగదును ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా బుధవారం అందచేశారు. హెచ్‌ఎం పి.నాగమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వరరావు, కనిగిరి డీఎస్పీ రత్నాకరం రామరాజు, సీఐ దాసరి వెంకటేశ్వర్లు, ఎస్సై, ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈఓలు నారాయణరెడ్డి, డీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ విస్మరించడంపై చర్చ

కనిగిరి రూరల్: పట్టణంలోని రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో రూ.95 లక్షలతో బుధవారం జరిగిన భూమిపూజ కార్యక్రమంలో ఏఎంసీ అధికారులు కనీస ప్రోటోకాల్ పాటించలేదు. మున్సిపాలిటీ పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమానికి కనీసం పట్టణ, వార్డు ప్రథమ పౌరులుగా ఉన్నా మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్‌ను, ఆవార్డు కౌన్సిలర్‌ను ఇద్దరిని ఆహ్వానించలేదు. విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదని ఏఎంసీ కార్యదర్శి రవిచంద్రను మందలించినట్లు తెలిసింది.

విద్యార్థులకు కిట్ల పంపిణీ


పామూరులో విద్యార్థులకు బుక్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు: ప్రభుత్వం అందిస్తున్న విద్యార్థి కిట్‌లు విద్యార్థులకు వరంలాంటివని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక కేజీబీవీ విద్యాలయంలో బుధవారం విద్యాలయం ఎస్ఓ కటకం సజన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు, కళాశాలల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. విద్యార్థి కిట్‌లను వినియోగించుకుని నూరుశాతం ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు పేరుప్రతిష్ఠలు తేవాలన్నారు. ఎంఈఓ డీవీ సుబ్బారావు, జి.కరుణకుమారి, సింగిల్‌విండో మాజీ చైర్మన్లు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయళ్ల నారాయణరెడ్డి, నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, మాజీ జెడ్పీటీసీ ఎం హుసేన్‌రావు, పువ్వాడి రామారావు, పండిటి హరీష్, తుమ్మా ఆంజనేయరెడ్డి, కేవీ రమణయ్య, ఎం వెంకట్రావు, టీవీకే సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యుడికి మాజీ మంత్రి సురేష్ నివాళి


కోటేశ్వరరావు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సురేష్

కొండపి(సింగరాయకొండ): మండలంలోని చిన్నకళ్లగుంట ఎంపీటీసీ సభ్యుడు సిరిగిరి కోటేశ్వరరావు(65) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. తాటాకులపాలెం గ్రామంలోని నివాసంలో ఆయన భౌతికకాయానికి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో కొండపి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, మండల నాయకులు గొట్టిపాటి మురళి, బొక్కిసం సుబ్బారావు, చిన్నకళ్లగుంట సర్పంచ్ షేక్ ఒన్నూరు, యామవరపు వసంత్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.